
ఆహ్లాదకరంగా కనిపిస్తున్న పల్లె ప్రకృతి వనం


గ్రామంలో వేసిన సీసీ రోడ్డు

# సీతాగోంది సూపర్..



సీతాగోందిలోని రైతువేదిక

సీతాగోంది గ్రామ పంచాయతీ భవనం

- గ్రామంలో రూ. కోటి నిధులతో పనులు
- ఎటుచూసినా సీసీ రోడ్లు
- ఆహ్లాదకరంగా పల్లెప్రకృతి వనం
- ప్రజల హర్షం

గుడిహత్నూర్,అక్టోబరు 12 : స్వరాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా పల్లెల రూపురేఖలే మారుతున్నాయి. ఇందుకు ఉదాహరణ గుడిహత్నూర్ మండలంలోని సీతాగోంది గ్రామం. సుమారు రూ. కోటి నిధులతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. పంచాయతీలో 380 నివాసాలు ఉండగా, 1525 మంది జనాభా ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో నిధుల కొరతతో కనీస వసతుల్లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కొత్తగా పంచాయతీ భవనం, రైతు వేదిక భవనం, గ్రామ పరిసర ప్రాంతంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్డుతోపాటు 500ల మీటర్ల సీసీ రోడ్లు, 200 మీటర్ల డ్రైనేజీలు నిర్మించారు. గతంలో ప్రజలు ఫ్లోరైడ్ వాటర్‌తో తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు మిషన్‌భగీరథ ద్వారా ఆ సమస్య తీరిపోయింది. అదేవిధంగా గ్రామంలో 170 మందికి పింఛన్లు అందుతున్నాయి. అలాగే 30 మంది గిరిజనులకు పోడు పట్టాలు అందించారు. సీఎం కేసీఆర్ హయాంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### పల్లెప్రగతి నిధులతోనే అభివృద్ధి..



పల్లెప్రగతి కార్యక్రమంలో భాగంగా పంచాయతీకి వచ్చిన నిధులతో మౌలిక వసతులు కల్పించాం. కొత్తగా గ్రామ పంచాయతీ భవనం, రైతువేదిక, సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించినం. అలాగే పల్లెప్రకృతి వనం, వైకుంఠధామం, క్రీడాకారులకు క్రీడా స్థలాన్ని ఏర్పాటు చేసినం. నిత్యం పారిశుధ్య పనులు చేయిస్తున్నాం. ప్రభుత్వం మంజూరు చేసిన పనులతోపాటు విడుదల చేసిన నిధులతో పంచాయతీని ప్రగతి పథంలో నడిపిస్తా.

-మడావి ధనలక్ష్మి, సర్పంచ్, సీతాగోంది

### బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే ..



బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి. పంచాయతీ సిబ్బంది నిరంతరం పారిశుధ్య పనులు చేపడుతున్నారు. ఆదివాసులకు పోడు భూముల పట్టాలు ఇవ్వడంతో వారంతా సంతోషంగా ఉన్నారు. రైతులు వ్యవసాయ పనులపై చర్చించుకునేందుకు రైతువేదిక భవనాన్ని నిర్మించారు.

-సంతోష్‌గౌడ్, విలేజ్ కమిటీ అధ్యక్షుడు(బీఆర్ఎస్), సీతాగోంది


గ్రామంలో నిర్మించిన వైకుంఠధామం

# విద్యాసంస్థల్లో ముందస్తు దసరా వేడుకలు


బోథ్ : కేజీబీవీలో బతుకమ్మలతో విద్యార్థినులు, ప్రత్యేకాధికారిణి వలిత

బోథ్, అక్టోబర్ 12: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కేజీబీవీ, వేదం తదితర పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సం బురాలను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగు, రంగుల పూలు తెచ్చి బతుకమ్మలను అందంగా పేర్చి ఒక్కచోట చేర్చి పాటలు పాడుతూ, కోలాటాలు ప్రదర్శించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే మండలకేంద్రంలోని నాగభూషణం ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల దుర్గామాతా వేషాధారణ ఆకట్టుకున్నాయి. అలాగే ఉపాధ్యాయులు అమ్మవారి తొమ్మిది అవతారాల విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు.

### సిరికొండ మండలంలో..

ఇచ్చోడ, అక్టోబర్ 12 : సిరికొండ మండలకేంద్రంలోని జడ్పీపాఠశాలలో విద్యార్థులు బతుకమ్మ ఆడారు. అనంతరం బతుకమ్మను తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశా రు. కాంప్లెక్స్ హెచ్ఎం సునీల్, ఉపాధ్యాయులు భాస్కర్, వే ణుగోపాల్, సీతారాం, కాంతయ్య, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఇచ్చోడలో..

మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థినులు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. అనంతరం నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయులు గణేశ్, రాకేశ్, తులసీ, విద్యార్థులు పాల్గొన్నారు.


ఇచ్చోడ : బతుకమ్మలతో విద్యార్థినులు

### భీంపూర్ మండలంలో..

భీంపూర్,అక్టోబర్12:మండలంలోని కరంజి(టీ) ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినులు, ఉపాధ్యాయులు బతుకమ్మ ఆడారు. హెచ్ఎం పాలెపు భూమన్న, ఉపాధ్యా యులు రూప ,రుబీనా , గోవింద్ , దత్తు , ఎండీఎం కార్యకర్తలు లక్ష్మీబాయి, పోసాని , ఎస్ఎంసీ చైర్మన్ రెడ్డి అనిల్‌యాదవ్, విద్యార్థులు ఉన్నారు.


భీంపూర్ : కరంజి పాఠశాలలో బతుకమ్మలతో విద్యార్థినులు ,ఉపాధ్యాయులు

### బహుమతుల ప్రదానం

బోథ్, అక్టోబర్ 12 : సోనాలలోని ఎంపీపీఎస్ పాఠశాలలో గురువారం ఎస్ఏ-1 పరీక్షల్లో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు ఆర్.మధుసూదన్ ప్రథమ, ద్వితీయ బహుమతులను గురువారం అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయులు జి గీతావాణి, ఎ.శ్రావణి, ఎస్.నాగుబాయి పాల్గొన్నారు.

### నేటి నుంచి జోనల్
## పోటీలు ప్రారంభం

ఇచ్చోడ, అక్టోబర్ 12 : మండలకేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాలికల)లో ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు జోనల్ లెవల్ గేమ్స్, స్పోర్ట్స్ మీటింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జోనల్ గేమ్‌కు ఆదిలాబాద్, మెదక్ రీజినల్‌లోని 18 పాఠశాలల నుంచి 765 మంది విద్యార్థులు పాల్గొనున్నట్లు తెలిపారు. 14, 17, 19 కేటగిరీల్లో 14 గేమ్స్, 13 అథ్లెటిక్స్ విద్యార్థులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. కలెక్టర్ రాహుల్ రాజ్, ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్ హాజరై ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.